# బైపీసీతో అవకాశాలు

**ఆర్థిక స్థితిగతులను బట్టి తల్లిదండ్రులు, భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని విద్యార్థులు దీర్ఘ కాలిక లేదా స్వల్ప కాలిక కోర్సులను ఎంచుకోవాలి. విద్యార్థులు లక్ష్య సాధన కోసం ఇష్టపడి, పట్టుదలతో కృషి చేస్తే ఆయా కోర్సుల్లో విజయం సాధిస్తారు. జీవితంలో అనుకున్నది సాధించి ఉజ్వల భవిష్యత్తును సొంతం చేసుకుంటారనడంలో సందేహం లేదు.**

## లైఫ్ సైన్సెస్

### బయోటెక్:

బైపీసీ విద్యార్థులు గణితంలో బ్రిడ్జ్ కోర్సు పరీక్షలో ఉత్తీర్ణులైతే.. మన రాష్ట్రంలో బయోటెక్‌లో ప్రవేశానికి అర్హులు. ఇతర రాష్ట్రాల్లో బ్రిడ్జి కోర్సుతో పనిలేదు. రాష్ట్రంలో బయోటెక్ సీట్లు అత్యధికంగా ప్రైవేట్ కళాశాలల్లోనే ఉన్నాయి. ఆంధ్ర, ఉస్మానియా విశ్వవిద్యాలయాల్లో అతిస్వల్ప సంఖ్యలో సీట్లు ఉన్నాయి. 'VIT', MAHE, BITSAT మొదలైన ప్రవేశ పరీక్షల ద్వారా మంచి కళాశాలల్లో అడ్మిషన్లు లభిస్తాయి. ఎంఎస్సీ బయోటెక్.. ఢిల్లీలోని జేఎన్‌యూలోను, మధురై యూనివర్సిటీలోను చేసినవారికి మంచి డిమాండ్ ఉంది. వనరులు, ఆధునిక పరికరాలు, ఫ్యాకల్టీ ఉన్న కాలేజీల్లో బయోటెక్ కోర్సులు చేస్తే మంచి ఫలితాలు సాధిస్తారు. పీహెచ్‌డీ చేసిన వారికి అవకాశాలు ఎక్కువ.

### బయో ఇన్ఫర్మాటిక్స్:

ఇది ఆధునిక జీవశాస్త్ర శాఖ. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని మాలిక్యూలర్ బయాలజీలో ఉపయోగించి కంప్యూటర్ల ద్వారా డేటాను సేకరించి నిల్వచేసి, విశ్లేషించి దాన్ని బయోలాజికల్ డేటాగా మార్చి... మానవ సంక్షేమానికి మెడిసిన్, హెల్త్, ఫార్మా మొదలైన రంగాల్లో ఉపయోగించుకోవడం బయో ఇన్ఫర్మాటిక్స్ ముఖ్య లక్ష్యం. ఇందులో సర్టిఫికెట్, డిప్లొమా, అడ్వాన్స్‌డ్ డిప్లొమా, డిగ్రీ, పీజీ కోర్సులున్నాయి. ఏఐఎన్‌టీ నోయిడా, బిట్స్ పిలానీ, జేఎన్‌యూ ఢిల్లీ, ఆర్‌జీసీ ఫర్ బయోటెక్ త్రివేండ్రం, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్, యూనివర్సిటీ ఆఫ్ ముంబైలు ఈ కోర్సులను ఆఫర్ చేస్తున్నాయి. కోర్సులు పూర్తిచేసిన వారు నైపుణ్యం, అనుభవాన్ని బట్టి నెలకు ₹10 నుంచి 50 వేల వరకు పొందొచ్చు.

### మైక్రోబయాలజీ, బయోకెమిస్ట్రీల్లో పీజీ:

ఈ కోర్సులు చేసినవారికి ఫార్మా పరిశ్రమల్లో మంచి ఉద్యోగాలు లభిస్తాయి. డయాగ్నోస్టిక్ సెంటర్స్ కూడా నిర్వహించుకోవచ్చు.

## ఉద్యోగాలు కల్పించే సంస్థలు:

పై కోర్సులు పూర్తిచేసిన అభ్యర్థులకు భారత్ బయోటెక్, బయోలాజికల్-సి లిమిటెడ్, బయో వాక్సిన్స్, సీసీఎంబీ, క్రెబ్స్ బయో కెమికల్స్, న్యూలాండ్ లేబొరేటరీస్, శాంతా బయోటెక్, మొదలైన సంస్థలు ఉద్యోగాలను కల్పిస్తున్నాయి.

## బాటనీ, జువాలజీ, జెనెటిక్స్‌ల్లో పీజీ:

ఈ కోర్సులు పూర్తి చేసినవారు పీహెచ్‌డీ చేసి యూనివర్సిటీల్లో, పీజీ కళాశాలల్లో లెక్చరర్స్, రీడర్స్, ప్రొఫెసర్‌గా స్థిరపడొచ్చు. వేతనాలు ₹15,000 నుంచి 1,00,000 వరకు ఉన్నాయి. రాబోయే దశాబ్దంలో జీవ శాస్త్ర లెక్చరర్స్ కొరత ఏర్పడే పరిస్థితి ఉంది. కాబట్టి వృక్ష, జంతు శాస్త్రాల్లో ఎమ్మెస్సీ, ఎంఫిల్, పీహెచ్‌డీ/ఎంఈడీ చేసినవారికి మంచి భవిష్యత్ ఉంది.

## నానో టెక్నాలజీ:

ఇది అత్యంత ఆధునిక, సాంకేతిక శాస్త్ర శాఖ. నానోమీటర్ ($10^{-9}$m) పరిమాణం గల జీవాణువులు, అణువుల కదలికలు, వాటి ప్రయోజనాల గురించిన శాస్త్ర విజ్ఞానం. వీటి పరిశీలనకు అటామిక్ ఫోర్స్ మైక్రోస్కోప్ అండ్ స్కానింగ్ టన్నెలింగ్ మైక్రోస్కోప్ ఉపయోగిస్తారు. నానో టెక్నాలజీ మెడిసిన్, ఎలక్ట్రానిక్స్ శక్తి ఉత్పాదన, రోబోటిక్స్‌లో ఉపయోగపడుతుంది.

**నానో టెక్నాలజీలో డిగ్రీ, పీజీ కోర్సులు ఆఫర్ చేస్తున్న సంస్థలు:**

అజ్మీ బయోసైన్సెస్, బెంగళూరు; ఏఐఎన్‌టీ, నోయిడా; యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్; జీవీకే బయోకాంప్లెక్స్, హైదరాబాద్; బిట్స్ పిలానీ.

**ప్రముఖ మెడికల్ ప్రవేశ పరీక్షలు- వివరాలు**

| పరీక్ష పేరు | సీట్ల సంఖ్య (సుమారుగా) | పరీక్షా వివరాలు | వెబ్‌సైట్ |
|---|---|---|---|
| AIIMS(న్యూఢిల్లీ) | ఎంబీబీఎస్: 77 | మార్కులు: 200<br>సమయం: 3 1/2 గంటలు | www.aiims.edu |
| AFMC (పుణె) | ఎంబీబీఎస్: 130 | మార్కులు: 200<br>సమయం: 2 గంటలు | www.afmc.nic.in |
| JIPMER (పాండిచ్చేరి) | ఎంబీబీఎస్: 100 | మార్కులు: 200<br>సమయం: 2 1/2 గంటలు | www.jipmer.edu |
| BHU (వారణాసి) | ఎంబీబీఎస్: 84; బీడీఎస్: 38 | వెబ్‌సైట్ చూడండి | www.bhu.ac.in |
| MGIMS (వార్ధా) | ఎంబీబీఎస్: 65-100 | వెబ్‌సైట్ చూడండి | www.mgims.ac.in |
| CMC (వెల్లూరు) | ఎంబీబీఎస్: 60 | మార్కులు: 300<br>సమయం: 3 గంటలు | home.cmcvellore.ac.in |
| MAHE (మణిపాల్) | ఎంబీబీఎస్: 400<br>బీడీఎస్: 200 | మార్కులు: 240<br>సమయం: 2 1/2 గంటలు | www.manipal.edu |
| COMEDK (బెంగళూరు) | ఎంబీబీఎస్: 600; బీడీఎస్: 400 | వెబ్‌సైట్ చూడండి | www.comedk.org |
| KLE (బెల్గాం) | ఎంబీబీఎస్: 150; బీడీఎస్: 100 | వెబ్‌సైట్ చూడండి | www.jnmc.edu |
| SRMCRI (పోరూర్) | ఎంబీబీఎస్: 127; బీడీఎస్: 55 | వెబ్‌సైట్ చూడండి | www.smc.edu |
| AVVP (కొచ్చి) | ఎంబీబీఎస్: 100; బీడీఎస్: 60 | వెబ్‌సైట్ చూడండి | www.aimshospital.org |
| BVPU (పూణె) | ఎంబీబీఎస్: 250 | వెబ్‌సైట్ చూడండి | www.bhartividyapeeth.edu |
| PIMS (లోని) | ఎంబీబీఎస్: 125; బీడీఎస్: 100 | వెబ్‌సైట్ చూడండి | www.pravara.com |
| EAMCET | ఎంబీబీఎస్: 4,800; బీడీఎస్: 180 | మార్కులు: 160;<br>సమయం: 3 గంటలు | www.apeamcet.org |

# పారా మెడికల్ కోర్సులు

ఇంటర్ బైపీసీ పూర్తి చేసిన విద్యార్థులకు సత్వర ఉపాధి కల్పించేవి.. పారా మెడికల్ కోర్సులు. ఏడాది నుంచి నాలుగేళ్ల కాలవ్యవధి ఉన్నటువంటి కోర్సులివి.

## మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్స్:

వివిధ రకాల రక్త పరీక్షలు, మల, మూత్ర పరీక్షలు నిర్వహణ, రిపోర్టింగ్ చేయడం మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ పని. కోర్సులు పూర్తిచేసిన వెంటనే డయాగ్నొస్టిక్ సెంటర్స్‌లో 10,000 నుంచి 15,000 వరకు వేతనం గల ఉద్యోగాలు లభిస్తాయి. మన రాష్ట్రంలో అనేక ప్రైవేట్, ప్రభుత్వ మెడికల్ కళాశాలలకు అనుబంధంగా ఈ కోర్సులున్నాయి. ఇంటర్ మార్కుల ఆధారంగా ఎన్‌టీఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ కౌన్సెలింగ్ ద్వారా, మేనేజ్‌మెంట్ కోటా కింద ప్రవేశం లభిస్తుంది.

## ఫిజియోథెరపీ:

వ్యాయామ పరికరాలను అవసరానికనుగుణంగా ఉపయోగించే శిక్షణ, ఎలక్ట్రోథెరపీ, మాగ్నటో థెరపీ, మసాజ్, దెబ్బతిన్న కండర పునరుత్పత్తికి, లిగమెంట్స్, టెండాన్ సమస్యల పరిష్కారానికి ఫిజియోథెరపిస్టులు అవసరం. ఫిజియోథెరపీలో మాస్టర్స్ డిగ్రీ చేసిన వారికి ఉపాధికి ఢోకా లేదు. అమెరికాలో ఫిజియోథెరపీకి మంచి డిమాండ్ ఉంది. దేశంలో కూడా ప్రతి కార్పొరేట్ హాస్పిటల్‌లో ఫిజియోథెరపీ కేంద్రాలను నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా నిపుణుల పేరుతో కూడా అనేక కేంద్రాలు నడుస్తున్నాయి.

రాష్ట్రంలో నాలుగేళ్ల బీపీటీ కోర్సులో దాదాపు 1700 సీట్లున్నాయి. ఇవన్నీ ప్రైవేట్ రంగంలోనే ఉన్నాయి. 50 శాతం సీట్లు గవర్నమెంట్ కోటా కింద భర్తీ చేస్తారు. వీటిని ఇంటర్మీడియెట్ మార్కుల ఆధారంగా భర్తీ చేస్తారు. ఎంసెట్‌తో పని లేదు.

## నర్సింగ్ కోర్సెస్:

ఒక హాస్పిటల్ సక్సెస్‌కి అక్కడి డాక్టర్స్ పాత్ర ఎంతో.. నర్సింగ్ సిబ్బంది పాత్ర కూడా అంతే! 'విశ్వమాత' మదర్ థెరిసా కూడా ఒకనాటి నర్సే! నర్సింగ్ సేవలకు కొత్త భాష్యం చెప్పిన మహనీయురాలు ఆమె.

నర్సింగ్‌లో.. నాలుగేళ్ల బీఎస్సీ నర్సింగ్ , రెండేళ్ల డిప్లొమా కోర్సు, ఎమ్మెస్సీ నర్సింగ్ కోర్సులున్నాయి. ఇంటర్‌లో వచ్చిన మార్కుల ఆధారంగా నర్సింగ్ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు. మన రాష్ట్రంలో 7000 వరకు బీఎస్సీ నర్సింగ్, డిప్లొమా సీట్లున్నాయి. అయితే 98 శాతం ప్రైవేట్ యాజమాన్యంలో ఉన్నాయి. 50 శాతం సీట్లు ఎన్‌టీఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ భర్తీ చేస్తుంది. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ప్రభుత్వం స్టైపండ్ కూడా ఇస్తుంది. నర్సింగ్‌లో డిప్లొమా పూర్తిచేసిన వారికి రూ.5,000 నుంచి రూ.10,000; బీఎస్సీ నర్సింగ్ చదివిన వారికి రూ.15,000 నుంచి రూ.20,000 వేతనాలు ప్రైవేట్ హాస్పి

టల్స్‌లో లభిస్తున్నాయి. ఇక ఎమ్మెస్సీ నర్సింగ్ పూర్తి చేస్తే వారికి తిరుగులేదు. మన దేశంతోపాటు అమెరికా, పశ్చిమ ఆసియాల్లో మంచి వేతనాలు లభిస్తున్నాయి. దాంతో స్వల్ప ఆదాయ వర్గాల వారు నర్సింగ్ కోర్సుల వైపు మొగ్గు చూపుతున్నారు.

**శానిటరీ ఇన్‌స్పెక్టర్:**

ఇది కూడా రెండేళ్ల కోర్సు. కోర్సు పూర్తిచేసిన వారికి నెలకు రూ.10,000 నుంచి ₹.20,000 వరకు వేతనాలు లభిస్తున్నాయి. పంచాయితీరాజ్, మున్సిపాలిటీల్లో ప్రభుత్వ ఉద్యోగావకాశాలు అందుకోవచ్చు. హెల్త్ ఇన్‌స్పెక్టర్‌గా ప్రమోషన్ పొందొచ్చు.

**ఎక్స్‌రే టెక్నీషియన్స్, రేడియాలజిస్ట్:**

ఈ రెండు కోర్సులు మంచి డిమాండ్ ఉన్న కోర్సులు. X కిరణాలు, అధిక పౌనఃపున్యం గల ధ్వని తరంగాలను ఉపయోగించి శరీర భాగాల స్కానింగ్, సి.టి.స్కానింగ్, ఎంఆర్ఐ మొదలైనవి నిర్వహించడానికి రేడియాలజీ విభాగంలో శిక్షణ కోర్సు. ఇది రెండేళ్ల కోర్సు. కార్పొరేట్ హాస్పిటల్స్‌కు అనుబంధంగా ఈ కోర్సులు నిర్వహిస్తున్నారు. ఇంటర్‌లో మొత్తం మార్కుల ఆధారంగా 50 శాతం ప్రభుత్వం, 50 శాతం మేనేజ్‌మెంట్ కోటా కింద భర్తీచేస్తారు. ఈ కోర్సులు పూర్తిచేసిన వారికి అనుభవాన్ని బట్టి ₹.10,000 నుంచి ₹. 20,000 వరకు నెలసరి వేతనాలుంటాయి.

**వాక్సినేటర్స్, డీఆర్‌పి, రిఫ్రాక్షనిస్టులు, డెంటల్ మెకానిక్స్, డెంటల్ హైజీన్:**

ఇవి రెండేళ్ల కోర్సులు. వీటినభ్యసించిన వారికి కూడా మంచి డిమాండ్ ఉంది.

**డయాలసిస్ టెక్నాలజీ, కార్డియాయిక్ ఫర్‌ఫ్యూజన్ టెక్నాలజీ:**

వీటిల్లో కూడా రెండేళ్ల కోర్సులున్నాయి. ఈ కోర్సులు పూర్తి చేసినవారు కూడా వెంటనే ఉద్యోగం సంపాదిస్తున్నారు.

**ఆక్యుపేషన్ థెరపీ:** వికలాంగులు, మానసిక రోగుల చికిత్స, సేవలు.

**ఆప్టోమెట్రీ:**

ఇది నాలుగేళ్ల డిగ్రీ కోర్సు. కోర్సునభ్యసించిన వారికి నేత్ర చికిత్సాలయాల్లో ఉద్యోగావకాశా లుంటాయి. ఈ నిపుణులు కంటి పరీక్షలు జరిపి వాడాల్సిన కటకాలను నిర్ధారిస్తారు. దృష్టి లోపాలు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచిస్తారు. భాష్ అండ్ లోంబ్ స్కూల్ ఆఫ్ ఆప్టోమెట్రీ, హైదరాబాద్. ఏఐఐఎంఎస్,

బీవీయూ–పూణె, ఇగ్నో, మధురై నేత్ర చికిత్సాలయం, అగర్వాల్ నేత్ర చికిత్సాలయం, ఎల్.వి. ప్రసాద్ నేత్ర చికిత్సాలయం మొదలైన సంస్థలు ఈ కోర్సు నిర్వహిస్తున్నాయి. ఈ కోర్సుల్లో సీట్లు తక్కువ.. డిమాండ్ ఎక్కువ.

## నేర పరిశోధక సైన్స్‌లో కోర్సులు:

ఈ విభాగంలో ఫోరెన్సిక్ అడంటాలజీ, ఫోరెన్సిక్ పాథాలజీ, ఫోరెన్సిక్ టాక్సికాలజీ, ఫోరెన్సిక్ సైకియాట్రి, ఫోరెన్సిక్ ఫింగర్ ప్రింట్ ఎక్స్‌పర్ట్స్ కోర్సులు ఉన్నాయి. వీటినభ్యసించిన వారికి నేరపరిశోధక శాఖలో ఉద్యోగావకాశా లుంటాయి. నెలకు రూ.10,000 నుంచి రూ.20,000వరకు వేతనాలు పొందొచ్చు.

## మెడికల్ ట్రాన్స్‌క్రిప్షన్:

ఇటీవల యూఎస్ మెడికల్ ట్రాన్స్క్రిప్షన్; బ్రిటిష్, ఆస్ట్రేలియన్ మెడికల్ ట్రాన్స్క్రిప్షన్ జాబ్స్‌కు భారత దేశం ఔట్‌సోర్సింగ్ కేంద్రంగా ప్రసిద్ధికెక్కింది. మెడికల్ ట్రాన్స్‌క్రిప్షనిస్టులు... విదేశాల్లోని డాక్టర్స్ రోగుల డాటాను సేకరించి దాన్ని ఆ డాక్టర్ సందేశం ప్రకారం అనులేఖనం చేస్తారు. వీరికి నెలకు ₹10,000 నుంచి 50,000 వరకు వేతనాలు లభిస్తాయి.

## రిహాబిలిటేషన్ సర్వీసెస్ కోర్సులు:

‘స్వీకార్ అకాడెమీ’ ఈ కోర్సులను నిర్వహిస్తోంది. దీని శాఖలు సికింద్రాబాద్, కడప, తాండూర్, గుంటూరుల్లో ఉన్నాయి. ఇటీవల మన దేశంలోను, విదేశాల్లోనూ ఈ సర్వీసెస్‌కు ప్రాధాన్యత పెరుగుతోంది.